ప్రజాశక్తి

మంగళవారం 9 ఏప్రిల్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

సంతనూతలపాడులో సిపిఎం పోటీ

- అభ్యర్థిగా ఉబ్బా ఆదిలక్ష్మి
- ప్రకటించిన పార్టీ రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో సిపిఎం పోటీ చేయాలని నిర్ణయించింది. అక్కడ అభ్యర్థిగా ఉబ్బా ఆదిలక్ష్మిని రాష్ట్ర కమిటీ నిర్ణయించి.. సోమవారం నాడు ప్రకటించింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. కాంగ్రెస్‌తో పలు దఫాలుగా జరిగిన చర్చల తర్వాత ఇప్పటికే కొన్ని స్థానాలపై ఉమ్మడి అవగాహన కుదిరింది. సంతనూతలపాడుతో పాటు మరికొన్ని స్థానాలపై చర్చలు కొనసాగించి నామినేషన్‌లోగా ఒక అవగాహనకు రావాలని ఉభయ పార్టీలు అభిప్రాయపడ్డాయి. చర్చలు సానుకూలంగా ఉన్నందున సంతనూతలపాడులో సిపిఎం నుంచి పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. సంతనూతలపాడులో సిపిఎం నుంచి అప్పట్లో తవనం చెంచయ్య గెలిచారు. ఆయన అంతకు ముందు కూడా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండు సార్లు ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కీలకపాత్ర పోషించడం జరిగింది. నియోజకవర్గంలో పార్టీ కేంద్రీకరించి.. అనేక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇక్కడ పోటీ చేయాలని పార్టీ భావించింది. ఈ ఎన్నికల్లో అభ్యర్థిగా ఉబ్బా ఆదిలక్ష్మిని పార్టీ ప్రకటించింది. ఈమె పార్టీ మద్దిపాడు మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలుగా కూడా కొనసాగుతున్నారు. ఒంగోలు, మద్దిపాడు ఇళ్లస్థలాల కోసం చేసిన పోరాటాల్లో ఆమె జైలుకు వెళ్లారు. జిల్లా అభివృద్ధి కోసం సిపిఎం నిర్వహించిన పోరాటంలో గతంలో 53 మందిని ప్రభుత్వం అరెస్టు చేసి.. జైలుకు పంపగా.. వారిలో ఉబ్బా ఆదిలక్ష్మి కూడా ఉన్నారు. సంతనూతలపాడులో పోటీ చేస్తున్న తమ అభ్యర్థి ఉబ్బా ఆదిలక్ష్మిని నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కోరారు.



ఉబ్బా ఆదిలక్ష్మి



సిఎం జగన్‌ను భారీ గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

'జిల్లా అభివృద్ధి' ప్రస్తావనేదీ?

- 'ప్రకాశం'లో ముగిసిన సిఎం జగన్ బస్సుయాత్ర
- పెండింగు ప్రాజెక్టులు.. గత హామీల ఊసెత్తని వైనం..

8వ పేజీ

భార్యాభర్తల ఆత్మహత్య..

- ఆర్థిక ఇబ్బందులే కారణం.?
- అప్పికట్లలో విషాదం

ప్రజాశక్తి-బాపట్ల

పురుగుల మందు తాగి.. బాపట్ల మండలం, అప్పికట్ల గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం సాయంత్రం జరిగింది. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణంగా తెలుస్తోంది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్లకు చెందిన కోయ విష్ణుప్రసాద్(45) కొంతకాలంగా అప్పికట్లలో ఎరువులు, పురుగు మందులషాపు నిర్వహిస్తున్నారు. రైతులకు పెద్ద మొత్తంలో ఎరువులు అప్పు ఇచ్చారు. అవి తిరిగి వసూలు కాకపోవడంతో తాను తెచ్చిన అప్పులు తీర్చలేక కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అప్పులిచ్చిన వారి నుంచి ఒత్తిడి తీవ్రం కావడంతో విష్ణుప్రసాద్‌తో పాటు భార్య లక్ష్మీప్రసన్న (40) శనివారం సాయంత్రం ఇంట్లోనే పురుగులమందు తాగి.. ఆత్మహత్య చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. ఇతను చేబ్రోలు విజ్ఞాన్ కళాశాలలో మూడో ఏడాది బీటెక్ చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు. వీరికి అప్పులు ఎంత ఉన్నాయో స్పష్టంగా తెలియకపోయినా రూ.కోట్లల్లోనే ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు అప్పికట్లకు వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. భార్యాభర్తల ఆత్మహత్య వెనుక ఆర్థిక ఇబ్బందులేనా.. ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నీటి సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-పిసిపల్లి

నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ 15 కుటుంబాలకు చెందిన పేదలు సోమవారం మండల పరిషత్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలోని మహాలక్ష్మి పాలకేంద్రం ఎదురుగా దళితులు, బీసీలు 15 కుటుంబాల వారు నివశిస్తున్నారు. వీరందరికీ సాగర్ నీరే దిక్కు. మార్చి 5వ తేదీ నుంచి ఇంతవరకు సాగర్ నీరు రావడం లేదు. ఈ 15 కుటుంబాల వారికి కేవలం సాగర్ నీరే శరణ్యం. వీరికి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గం లేదు. ఈ విషయాన్ని అధికారులు కూడా తెలుసు కానీ సాగర్ నీరు సక్రమంగా రాలేదు. ఇంతవరకు రాకపోవటంతో పేదలు దళితులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఉండేవారులో కొందరు పశువుల మేపుతు జీవనం సాగిస్తున్నారు. మరికొందరు రోజు వారి వేతనంతో పనులకు వెళ్లేవారు. వీరందరికీ నీళ్లు కొనాలన్న ట్యాంకరు రూ.500 చొప్పున ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ విధంగా పేదలు సాగర్ నీటి కోసం ఇబ్బంది పడుతున్నా పట్టించుకోవడం లేదు. గతంలో వారానికి ఒకసారి వచ్చే రోజుల్లో కూడా సర్దుబాటు చేసుకునేవారు. కానీ ప్రస్తుతం మాత్రం 35 రోజులుగా నీరు రాలేదు. శివరాత్రికి ముందు సాగర్ నీరు వచ్చినప్పటికీ మరలా ఉగాది నాటికి కూడా నీరు రాకపోవడం దారుణమని బాలమ్మ అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ నాగమణి మాట్లాడుతూ సమస్యను అధికారులు దృష్టికి తీసుకుపోతామని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అర్జీ ఇచ్చిన వారిలో బాలమ్మ, మహేష్, ప్రేమ్‌చంద్, కొండమ్మ, అమృత, కీర్తి ప్రియా తదితరులు ఉన్నారు.



రాస్తారోకో నిర్వహిస్తున్న మహిళలు

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని బోడేనాయక్ తండా గిరిజనులు ఐనముక్కల గ్రామంలోని దూదేకుల కాలనీ, బీసీ కాలనీలకు చెందిన ప్రజలు సోమవారం నీటి ఇబ్బందులు తీర్చాలంటూ ఖాళీ బిందెలతో ధర్నాలు నిర్వహించారు. నీటి సౌకర్యం లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోయారు. నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని వాపోయారు. బోడేనాయక్ తండాలో నీటి సౌకర్యం ఉన్నా ఒక వర్గం వారు ప్రజలకు నీరు అందించడం లేదని ఆరోపించారు. నీటి సమస్యను పరిష్కరించే వరకు ఆందోళనను కొనసాగిస్తామని తెలిపారు. దీంతో ఎంపిడివో నాసర్‌రెడ్డి ఆందోళన చేస్తున్న ప్రజల దగ్గరకు వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. నిరసనకారులు ప్రధాన రహదారులపై ఆందోళన చేపట్టడంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

ముందస్తు ఉగాది సంబరాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సోమవారం ముందస్తు ఉగాది సంబరాలు నిర్వహించారు. ఉగాది పండుగ సందర్భంగా అలనాటి మేటి తెలుగు మహారాజు అయిన శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులుగా విద్యార్థులకు వేషాలు వేయించి వారి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. భారతదేశ ప్రజల సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఉగాది అనేది మన మొదటి పండగగా జరుపుకుంటున్నామని పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ అన్నారు. స్కూల్ ఇన్‌ఛార్జి రెహమాన్ మాట్లాడుతూ కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ముందస్తు క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరి, కృష్ణకుమారి, అంజలి, ఆరిఫ్నిసా, స్వప్న, సుజాత, కిరణ్‌బాబు, రమణ, బాల నాగులు, బ్యూలారాణి, వరలక్ష్మి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



ప్రచారం నిర్వహిస్తున్న గూడూరి అజిత్, చెల్సియా

విజన్ ఉన్న ప్రజా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని యర్రగొండపాలెం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కుమారుడు గూడూరి అజిత్, కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా అన్నారు. సోమవారం పెద్దదోర్నాలలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన అనంతరం రాష్ట్రం ఎంతో లోటు బడ్జెట్‌లో ఉందన్నారు. అయినా దార్శనికతతో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా సంక్షేమం, అభివృద్ధిని ఒకేసారి ముందుకు తీసుకుపోయారన్నారు. అయితే ఒక్క ఛాన్స్ అంటూ జగన్ మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గానికి మేలు జరగలేదని అన్నారు. ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని అన్నారు. పేదలకు ఉపయోగపడే పలు పథకాలను రద్దు చేశారన్నారు. కొద్ది రోజుల్లో టీడీపీ అధికారం లోకి వస్తుందని, అన్ని పథకాలను పునరుద్ధరిస్తుందని వారు అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని, మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏర్వ మల్లికార్జునరెడ్డి, నాయకులు దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, దేసు నాగేంద్రబాబు, చంటి, చల్లా వెంకటేశ్వర్లు, షేక్ ఇస్మాయిల్, షేక్ మాబు, బాషా, ఎలకపాటి చెంచయ్య, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్‌రెడ్డి, ఆర్ సుబ్బరత్నం, టీ చెన్నారెడ్డి, షేక్ మంజూర్ బాషా పాల్గొన్నారు.

టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి

ప్రజాశక్తి-దర్శి: సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపిని గెలిపిస్తేనే గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సోమవారం దర్శి పట్టణంలోని 19వ వార్డులో దారం నాగవేణి, సుబ్బారావు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ప్రారంభంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద క్రేన్‌తో గజమాలను వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో మమేకమై సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని మహిళలను కోరారు. మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, శోభారాణి కొండయ్య, నారాయణ రెడ్డి, తిరుమల వెంకీ, బుల్లి పిచ్చయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బత్తుల కోటయ్య, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-కొమరోలు: మండలంలోని తాటిచెర్ల మోటు గ్రామంలో వైసిపి గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తాటిచెర్లతో పాటు నల్లగుంట్ల, ఇడమకల్లు, రాజుపాలెంలో ప్రచారం నిర్వహించారు. సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు హటేల్ పీరా షేక్, ఎంపిపి కామూరి అమూల్య, జడ్పీటీసీ సారె వెంకటనాయుడు, ఎంపిటిసి కామూరి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



ముస్లిములకు భోజనం వడ్డిస్తున్న డాక్టర్ ఉగ్ర

ముస్లిములకు 'ఉగ్ర' ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-కనిగిరి

రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం సాయంత్రం ముస్లిములకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అమరావతి మైదానంలో జరిగిన ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో ముస్లిములు హాజరై ఉపవాస దీక్షను విరమించి దువా చేశారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని కోరే టిడిపి ప్రభుత్వం రావాలని ఉగ్ర ఆకాంక్షించారు. అనంతరం ఇఫ్తార్ విందులో ముస్లిములకు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా వడ్డించి కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ప్రజాశక్తి
3
మంగళవారం 9 ఏప్రిల్ 2024

సంపద సృష్టి చంద్రబాబుకే సాధ్యం

టిడిపి గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వచ్చే ప్రభుత్వంలో సంపద సృష్టించి అలా పెరిగిన సంపద ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడం టీడీపీ లక్ష్యమని, దానికి కట్టుబడి పనిచేస్తుందని గిద్దలూరు టిడిపి కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. గిద్దలూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా 7వ రోజు గిద్దలూరు మండలంలోని జమ్ములపల్లె, ఆదిమూర్తిపల్లె, అంకాలమ్మపల్లె, ఉయ్యాలవాడ, సింగంపల్లె, లింగాపురం, సూరెపల్లె, విట్టమూర్తిపల్లె, గడికోట, దేవనగరం, సంజీవరాయునిపేట, దంతెరపల్లె, పరమేశ్వరనగర్, అంకిరెడ్డిపల్లె, ఓబులాపురం, దొడ్డంపల్లె, ముండ్లపాడు, గ్రామాలలో ఆయన పర్యటించారు. ప్రచార కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న అశోక్‌రెడ్డి

చంద్రబాబు మాటలు ప్రజలు నమ్మరు..

వైసీపీ యర్రగొండపాలెం అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ప్రజలు చంద్రబాబు మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పుల్లలచెరువు మండలం అక్కపాలెం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు నమ్మితే నక్క తోక పట్టుకుని నది ఈదినట్లేనని వ్యాఖ్యానించారు. చంద్రబాబు పాలనలో ఈ రాష్ట్ర ప్రజలు పడ్డ కష్టాలు, నష్టాలు ఎవరూ మర్చిపోలేరన్నారు. ఓట్ల కోసం లేనిపోని హామీలిచ్చి అధికారం వచ్చిన తరువాత వారి స్వలాభమే చూసుకునే వారిని పొలిటికల్ దొంగలు అంటారన్నారు. ప్రజలను నయవంచన చేసే దుర్మార్గులు మనకి అవసరమా అని ప్రశ్నించారు. జరుగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపి అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి వెంకటయ్య, జడ్పిటిసి వాగ్యా నాయక్, మాజీ ఎంపిపి మోర్తల సుబ్బారెడ్డి, యర్రగొండపాలెం సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసీపీ నాయకులు రోశిరెడ్డి లింగంగుంట్ల రాములు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

కొండయ్య గెలుపే లక్ష్యంగా పనిచేయండి

టిడిపి, జనసేన కో-ఆర్డినేటర్ రవికుమార్

ప్రజాశక్తి-వేటపాలెం

చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య గెలుపే లక్ష్యంగా ఉమ్మడి కృషి చేయాలని పర్చూరు, చీరాల నియోకవర్గ స్థాయి టీడీపీ జనసేన కో-ఆర్డినేటర్ రవికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి ఆయన తన ఇంటి వద్ద టీడీపీ, జనసేన నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య తనయులు అమర్నాథ్, మహేంద్రనాథ్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో టెక్స్‌టైల్ పార్క్, స్కిల్ ప్రాజెక్ట్, పర్యాటక అభివృద్ధిలకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తామని తెలిపారు. తనయులు ఇద్దరినీ పొగడదండ, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీం 99 సూర్య, జనసేన మండల అధ్యక్షుడు మార్కండేయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రవికుమార్

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 45 మంది ఎంపిక

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో సోమవారం 'టివిఎస్ సుందరం ఫాస్నర్స్ లిమిటెడ్' వారు నిర్వహించిన ప్రాంగణ ఇంటర్వ్యూలలో 45 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 'టివిఎస్ సుందరం ఫాస్టనర్స్ లిమిటెడ్, శ్రీసిటి వారు క్యాంపస్ సెలక్షన్స్ కళాశాలలో బి.టెక్ మరియు పాలిటెక్నిక్ (ఇఇఇ ఇసిఇ, మెకానిక్ బ్రాంచీలలో) 2024 విద్యా సంవత్సరంలో పూర్తి చేయబోయే విద్యార్థులకు మరియు 2021,2022, 2023 లలో పూర్తి చేసిన కళాశాల విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ సోమవారం ఉదయం 9 గంటలకు సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని రిక్రూట్‌మెంట్ ఫెసిలిటీలో నిర్వహించినట్లు చెప్పారు. అందులో 45 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె జగదీష్‌బాబు వివరించారు. బిటెక్ విద్యార్థులు 21 మంది డిప్లమో విద్యార్థులు 24 మంది ఎంపికైనట్లు తెలిపారు. బిటెక్ విద్యార్థులకు నెలకు రూ.15,258/-, డిప్లమా విద్యార్థులకు నెలకు రూ.14,508/- వేతనం, ఇతర అలవెన్సులను ఇస్తారని కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎన్ పూర్ణచంద్రరావు తెలియజేశారు. ఈ క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపికైన విద్యార్థులకు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

పాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

రాష్ట్ర మంత్రి మేరుగు నాగార్జున

ప్రజాశక్తి-సంతనూతలపాడు

పాస్టర్ల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున అన్నారు. మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని లింగారెడ్డి ఫంక్షన్ హాలులో సోమవారం జరిగిన నియోజకవర్గ సాయి పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ క్రీస్తు బాటలో నడిచే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఇటీవల మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు విపరీతంగా జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రైస్తవుల బాటలో నడిచే ముఖ్యమంత్రి ఆ రాష్ట్రంలో లేకపోవడం వల్లే క్రైస్తవులపై దాడులు జరిగాయని ఆయన విశ్లేషించారు. క్రైస్తవుల మనోభావాలు కలిగిన వ్యక్తిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నియోజకవర్గంలో క్రైస్తవులకు శ్మశాన స్థలాల సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే మండల కేంద్రాలలో క్రైస్తవ సోదరులకు మందిరాల ఏర్పాటుకు ముఖ్యమంత్రితో మాట్లాడి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో మంత్రి నాగార్జునను ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, పాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్, పురుషోత్తం, పాటిబండ్ల గంగయ్య, టి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

17 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని దేవరపాలెం పంచాయతీ పరిధిలోని 17మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రాఘవేంద్రకు రాజీనామా పత్రాలను సమర్పించారు. దేవరపాలెం పంచాయతీ పరిధిలోని బక్కిరెడ్డిపాలెం, దేవరపాలెం, ఓబచెత్తపాలెంలకు చెందిన వాలంటీర్లు వైసిపిలో పూర్తిస్థాయిలో పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వైసిపి గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు.


ఫ్లాగ్ మార్చ్‌లో పోలీసులు

ఓటర్లకు భరోసా కల్పిస్తూ

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సార్వత్రిక ఎన్నికల దష్ట్యా ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పిస్తూ జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ అధికారులు కేంద్ర సాయుధ బలగాలతో జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ మేరకు చీరాల 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, ఆదినారాయణపురం, న్యూకాలనీలలో, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అనమలమూరు, పమిడిపాడు గ్రామాలలో, యద్దనపూడి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలూరు, తనుబోదువారిపాలెం గ్రామాలలో మరియు నిజాంపట్నం నందు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

రూ.1.85 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి-చినగంజాం

ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన స్థానిక పోలీసుల చెక్ పోస్టు వద్ద సోమవారం రూ.1.85 లక్షలు పట్టుకున్నట్లు చిన్నగంజాం ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. గిద్దలూరు నుంచి కర్లపాలెం వెళుతున్న చిలకా రామాంజనేయులు, విజ్ఞానరెడ్డి మిరపకాయలు కొనుగోలు నిమిత్తం వెళుతుండగా వారి వద్ద ఈ నగదుకు సరైన ఆధారాలు చెప్పకపోవడంతో డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

8 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-వేటపాలెం



అక్రమంగా తరలిస్తున్న 8 ఇసుక ట్రాక్టర్లను చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఆదివారం అర్ధరాత్రి పట్టుకున్నారు. మండల పరిధిలోని పందిళ్లపల్లి, రామన్నపేట ప్రాంతాలలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని వేటపాలెం పోలీస్ స్టేషన్ తరలించారు.

వెంకటలక్ష్మమ్మ మృతికి నివాళి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు గ్రామంలో కోరమండల్ ఎరువుల కంపెనీ డైరెక్టర్ గంట సుబ్బారెడ్డి మాతృమూర్తి గంట వెంకట లక్ష్మమ్మ(82) అనారోగ్యంతో మృతి చెందారు. భౌతిక కాయానికి ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు జయసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి బుజ్జి, ఉప సర్పంచ్ కత్తి కిషోర్, చీకటి వెంకటసుబ్బయ్య, కత్తి తిరుపాల్, గాయం రామిరెడ్డి, కుందురు నారాయణరెడ్డి, గాయం కృష్ణారెడ్డి, మురహరి నరసయ్య, సుమిత్రా తిరుపతిరెడ్డి, వెంకట లక్ష్మమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

పొగాకు కిలో అత్యధిక ధర రూ.235

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి సోమవారం చీమకుర్తి గ్రామ రైతులు వేలం కేంద్రానికి 925 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 757 బేళ్ల కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 168 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.235 పలుకగా అత్యల్ప ధర రూ.220 పలికింది. సరాసరి కిలో ధర రూ.228.58 పలికింది. వేలంలో 23 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.

'వాళ్లకి ఓట్లడిగే హక్కు లేదు'

ప్రజాశక్తి-రేపల్లె

రోడ్లపై గుంటలు పూడ్చటం చేతగానివారికి ఓట్లను అడిగే హక్కు లేదని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. పట్టణంలోని అంకమ్మ చెట్టు మూడు రోడ్ల కూడలి వద్ద ఉన్న మురుగు గుంతను బాగు చేయాలని కోరుతూ టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు సోమవారం సాయంత్రం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రాసంశెట్టి మహేష్ మాట్లాడుతూ రేపల్లె పట్టణ ప్రవేశ మార్గంలో గత ఆరు నెలలు మూడు రోడ్ల కూడలి మధ్యలో మురుగు గుంత ఉండటం సిగ్గుచేటు అన్నారు. మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు, కొణిజేటి రోశయ్య విగ్రహాల సాక్షిగా నిత్యం రద్దీగా ఉండే మూడు రోడ్ల ప్రధాన రహదారిపై మురుగు గుంత ఉండటం దౌర్భాగ్యం అన్నారు. ఆరు నెలలు గా గుంటను పూడ్చలేని నాయకులు అధికారం వస్తే ఏం అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని, ఓట్లు అడిగే నైతిక హక్కు వైసీపీకి లేదని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్‌ను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగళ్ల సుబ్రహ్మణ్యం, సురేష్, బాషా, జనసేన నాయకులు సాయి పృథ్వీ, బిజెపి నాయకులు వెంకటేశ్వరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న కందుల నారాయణరెడ్డి

ఇంటింటికీ 'మన కందుల'

ప్రజాశక్తి - మార్కాపురం

పట్టణంలోని 34వ వార్డులో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, కందుల విగ్నేష్ రెడ్డి, కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణరెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి హర్షవర్ధన్

ఎన్నికల ప్రచారంలో హర్షవర్ధన్

ప్రజాశక్తి - సంతమాగులూరు

అధికారంలోకి రాగానే ఏల్చూరు మంచినీటి ఎద్దడిని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ తెలిపారు. మండలంలోని ఏల్చూరు బస్టాండ్ సెంటర్లోని టీ దుకాణాల వద్ద చాయ్ విత్ హర్షవర్ధన్ కార్యక్రమంలో గ్రామంలో తొలుత మస్తానయ్య దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తన తండ్రి గొట్టిపాటి రవి కుమార్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు దుద్దేలా గాలెయ్య, పెద్ద బాలయ్య, డి సింగరాజు, నక్కా వెంకటేశ్వర్లు, అనిల్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



కాటమరాజు ఆలయంలో అన్నా రాంబాబు

కాటంరాజు ఆలయాన్ని దర్శించిన 'అన్నా'

ప్రజాశక్తి - మార్కాపురం

ఉగాది పండుగ సందర్భంగా నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన చారిత్రాత్మక కాటమరాజు దేవాలయాన్ని గిద్దలూరు ఎంఎల్ఎ, మార్కాపురం వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబు సోమవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్పి యాదవ్ అధ్వర్యంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు స్వాగతం పలికారు.

12న జీడిమామిడి వేలం

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల జీడిమామిడి పరిశోధన స్థానంలో 2800 చెట్ల ద్వారా లభించే జీడి పండ్లు, గింజల ఫలసాయం హక్కులకు ఈనెల 12న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు బాపట్ల జీడి మామిడి శాస్త్రవేత్త కె ఉమా మహేశ్వరరావు సోమవారం తెలిపారు. ఔత్సాహికులు రూ.లక్ష ధరావత్తును సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ పేరుతో చెల్లుబాటు అయ్యే విధంగా ఏదైనా జాతీయ బ్యాంకులో డిడి తీసి ఆ డిడితో ఈనెల 12న జీడిమామిడి పరిశోధన స్థానంలో సీల్డ్ టెండర్లు ద్వారా పాల్గొన వచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ 73826 33656 నంబర్లో సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ ఆదేశాలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలు

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ ఆదేశాలను పాటించడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి ఆర్య పేర్కొన్నారు. జిల్లాలో నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిఇఒ కె నారాయణరావుకు వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగి 40నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుతుందవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మార్చి 15నుండి ఒంటి పూట బడులను నిర్వహించాలని ఆదేశించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఖాతరు చేయకుండా జిల్లా కేంద్రమైన బాపట్లలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు పాఠశాలలు నిర్వహిస్తున్నాయని



డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఆర్య

అన్నారు. విద్యాశాఖ పట్టించుకోవడం లేదు అన్నారు. ఇష్టాను సారంగా పాఠశాలలు నిర్వహించపట్ల ఆరోపించారు. పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల తరగతి గదులు కరాగార గదులను తలపిస్తున్నాయని అన్నారు. తీవ్ర ఉష్ణోగ్రతతో మగ్గుతున్న విద్యార్థుల ఇబ్బందులు పడుతున్నప్పటికీ తమకేం పట్టనట్లు విద్యా శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. డిఇఒ, కలెక్టర్ కార్యాలయాలకు దగ్గరలో ఉన్న వాటి వ్యవహార శైలి చూస్తుంటే విద్యాశాఖ అధికారులపై అనుమానాలు వస్తున్నాయని అన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా పాఠశాలలకు సందర్శించి ఒంటిగంట తర్వాత నిర్వహిస్తున్న పాఠశాలలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను తేజ, ఆదిత్య పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే టిడిపి లక్ష్యం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధి జరగాలంటే టిడిపి అధికారానికి రావాలని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కోసం ప్రజలను మోసం చేసేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాలా తీసిందని అన్నారు. ఎపి ప్రజలకు టీడీపీ విజన్ – 2024 ఆవశ్యకత ఉందన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో టిడిపి సంపద సృష్టించడానికి ముందు చూపుతో ప్రణాళిక ఉందన్నారు. సంక్షేమానికి ఎన్టిఆర్ బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు ప్రతినెల 1న ఇంటి వద్దకే రూ.4వేల పింఛను ఇస్తామని తెలిపారు. పింఛన్ల విషయంలో వైసిపి శవ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. అమరావతి రాజధానికి 29వేల



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

మంది రైతులు 35వేల ఎకరాల భూమిని ఇచ్చారని పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధి జరిగి ఉంటే ప్రభుత్వం 10వేల ఎకరాల భూమిని సేకరించి రాష్ట్రం ఆదాయాన్ని పొంది ఉండేదన్నారు. జగన్ రెడ్డి అమరావతిని నాశనం చేశాడన్నారు. ఉద్యోగాల్లో, కాలేజీల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేసిందని వివరించారు.



టిడిపిలో చేరిన నాగులపాలెం ఎస్సిలు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పలువురు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపిలో సోమవారం చేరారు. దొడ్డు సంజయ్ బాబు, ఏజర్ల చిన్నబాబు, డి సత్యం బాబు, డి సతీష్, టి వినయ్, టి వికాస్, గనిపిశెట్టి సాగర్, ఎం కపిల్, కె సునీల్, కె రాంబాబు, బి మిల్టన్, టి బెంజిమన్, ఎస్ మోషే, డి జీవన్, కె ఏసోబు, ఎన్ మార్క్, ఎ ప్రసాద్, ఎస్ జాన్, ఆర్ వీరయ్య, ఎస్కె అల్లు, ఆర్ అన్నారావు, బి కిరణ్, ఎస్ కళ్యాణ్, ఎం సన్నీబాబు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో తూనుగుంట్ల సాయిబాబా

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబును గెలిపించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. బాబు షఉరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ నినాదంతో ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వై కరుణా శ్రీనివాసరావు, కనపర్తి సుందర్రావు, ఎడ్ల జయశీలరావు, బట్టు మల్లికార్జునరావు, ఆతిన బసవ పున్నయ్య, కంభం సుధీర్ పాల్గొన్నారు.

కోన అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేనన నరేంద్ర వర్మ స్థానిక ఎంఎల్ఎ కోన రఘుపతిపై మండిపడ్డారు. ప్రతిపనికీ కలెక్షన్లు వసూలు చేసే ఎంఎల్ఎ కోన రఘుపతికి వందల మందికి ఉపాధి చూపిస్తున్న తనకు పోలికేమిటని అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ఇద్దరి మధ్య తేడా రాబోయే ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. రఘుపతి అవినీతి చిట్టా మొత్తం తన దగ్గర ఉందని అన్నారు. ఆధారాలతో సహా నిరూపించేందుకు తాను సిద్ధమేనని అన్నారు. జనసేన ఇన్ఛార్జి నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ కోన రఘుపతి ఎన్నికల హామీల్లో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాలను విశ్వవిద్యాలయం చేస్తానని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక గాలికి వదిలేసారని అన్నారు. రైతు శిక్షణా కేంద్రాన్ని గుంటూరుకి తరలించడంలోనూ రఘుపతి



సమావేశంలో టిడిపి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

ప్రధాన భూమిక పోషించారని అన్నారు. ఎడ్యుకేషన్ హబ్గా ఉన్న బాపట్లను గంజాయి హబ్గా కోన రఘుపతి మార్చారని ఘాటుగా విమర్శించారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు సలగల రాజశేఖర్ బాబు, మాజీ ఎంపీపీ మానం విజేత, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, కె మణి యాదవ్, కె శ్రీనివాసరాజు, జనసేన నాయకులు జి తులసి కుమారి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

వైసిపి పరిశీలకులు వేణుగోపాల్రెడ్డి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వైసిపి నాయకులు విభేదాలు వీడి ఎంఎల్ఎ అభ్యర్థి యడం బాలాజీ గెలుపే లక్ష్యంగా ఉమ్మడిగా కృషి చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు, వైసిపి పర్చూరు ఎన్నికల పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్రెడ్డి కోరారు. స్థానిక విజయలక్ష్మి కళ్యాణ మండపంలో వైసిపి నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ రావి రామనాథంబాబు, ఉమ్మడి ప్రకాశం జిల్లా జడ్పీ వైస్ చైర్ పర్సన్ చుండి సుజ్ఞానమ్మ, ఎంఎల్ఎ అభ్యర్థి యడం బాలాజీతో కలిసి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలోకి వెళ్లి వివరించాలని సూచించారు. వైసీపీకి కార్యకర్తలు, ప్రజలే బలమని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. టిడిపికి కంచుకోటగా ఉన్న పర్చూరులో



సమావేశంలో ఎం వేణుగోపాలరెడ్డికి సత్కారం

వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి యడం బాలాజీని గెలిపించి చరిత్ర సృష్టించాలని కోరారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో యద్దనపూడి, పర్చూరు, కారంచేడు, మార్టూరు ఎంపిపిలు పులకం రజని, మేకా ఆనంద కుమారి, యార్లగడ్డ రజని, భూక్యా శాంతి భాయి, యద్దనపూడి జడ్పీటిసి చుండి లక్ష్మి నారాయణమ్మ, వైసిపి నాయకులు పఠాన్ కాలేషా వలి, ఉప్పలపాటి చెంగలయ్య, వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, పాలేపోగు రాంబాబు పాల్గొన్నారు.



రాట్నం వడుకుతున్న వరికూటి వరలక్ష్మి

చేనేత రాట్నం వడికిన 'వరలక్ష్మి'

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు సతీమణి వరలక్ష్మి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా చేనేత రాట్నం వడికి ఓటర్లను ఆకట్టుకున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన, అభివృద్ధి కొనసాగటానికి మరో సారి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఆత్మీయ కలయక పేరుతో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఉపసర్పంచి కర్ర జయశ్రీ, నాయకులు మాచర్ల హేమ సుందర్రావు, జొన్నాదుల శరత్, మాచర్ల తులసి రంగారావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే టిడిపి లక్ష్యం

చీరాలలో చేనేత టెక్స్‌టైల్ పార్క్ నిర్మిస్తాం ● కుందేరులో అక్రమ కట్టడాలు తొలగించి అభివృద్ధి చేస్తాం ● ఎంపి అభ్యర్థి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లటంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా ఐటి హబ్, ఫిషరింగ్ హార్బర్ వంటి ఏర్పాటుకు పెట్టుబడుదారులు వస్తారని, అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాటు చేస్తామని బాపట్ల ఎంపి అభ్యర్థి కృష్ణ ప్రసాద్, చీరాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని సప్తగిరి లాడ్జిలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చీరాల ప్రాంతంలో అత్యధికంగా ఉన్న చేనేతల వర్గాల అభివృద్ధికి చేనేత టెక్స్‌టైల్ పార్క్‌ను నిర్మించి ఎక్స్‌పోర్ట్ రీసెర్చ్ మరియు ట్రెనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్‌లో చంద్రబాబు ఐటి రంగాన్ని ఏర్పాటుచేసి ఐదు లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగం అవకాశాలను కల్పించగా పరోక్షంగా మరో 25 లక్షల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. అదేవిధంగా బాపట్ల పార్లమెంటరీ కేంద్రంగా చీరాల నియోజకవర్గంలో ఐటి హబ్, ఫిషరింగ్ హార్బర్, పలు పరిశ్రమల వంటి ఏర్పాట్లకు పెట్టుబడుదారులను తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో దళితులు, ముస్లిం మైనారిటీ, వెనకబడిన వర్గాల వారందరికీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీం ద్వారా, బ్యాంకు రుణాలను సబ్సిడీతో అందించి వారిని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈపూరిపాలెంలో ఆటోనగర్‌ను అభివృద్ధి చేస్తామని, అదేవిధంగా కృష్ణ కెనాల్, ఇరిగేషన్ వాటర్‌ను రైతుల పొలాలకు చివరి ఎకరా వరకు నీరు అందిస్తామన్నారు. డ్రైనేజీ పారుదలను మెరుగుపరిచి తోటవారిపాలెం స్కీంను అభివృద్ధి చేస్తామన్నారు. దళితులకు సంబంధించిన 27 స్కీములను వైసీపీ ప్రభుత్వం తొలగించింది అని టిడిపి అధికారంలోకి రాగానే వాటితో పాటు మరికొన్ని స్కీములను ఏర్పాటు చేస్తామన్నారు. కుందేరులో కాలువను అక్రమంగా పూర్తి అక్రమ నిర్మాణాలను వైసిపి చేపట్టిందని టిడిపి ప్రభుత్వం రాగానే దానిని కూల్చివేసి ప్రజా ఆస్తులను కాపాడి కుందేరును అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో చీరాల నుంచి వాడరేవుకు నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేసే అవకాశం ఉందని అన్నారు. వేటపాలెం రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫారం చివర ఉన్న పై ఓవర్‌ను ప్రయాణికుల అవసరార్థం స్టేషన్ మధ్యలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి సమస్య తమ దృష్టిలో ఉందని, రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న తనకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించినట్లయితే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర నాయకులు నాతాని ఉమామహేశ్వరరావు, కూటమి నాయకులు అలా అనీల్, బండారుపల్లి హేమంత్ కుమార్, గౌరీ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఎంపి అభ్యర్థి కృష్ణప్రసాద్

అశోక్‌రెడ్డి గెలుపు.. అభివృద్ధికి మలుపు

10వ రోజు ఇంటింటి ప్రచారంలో అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల ప్రజలను కోరారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా 10వ రోజు పట్టణంలోని 1వ వార్డులో ఇంటింటికి తిరిగి టిడిపి, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో గిద్దలూరు పట్టణంలో అశోక్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి, జనసేన నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న పుష్పలీల

వస్త్ర వ్యాపారులకు అండగా ఉంటా: వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

వ్యాపారస్తులు అందరూ ప్రశాంత వాతావరణంలో తమ వ్యాపారాలను కొనసాగించుకుంటున్నారని, వీరికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తాను అండగా ఉంటానని వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని ఎంజిసి మార్కెట్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమం మాజీ ఎంపి చీమట సాంబుతో కలిసి నిర్వహించారు. ముందుగా మార్కెట్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మందిరం వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం మార్కెట్లోని ప్రతి వస్త్ర దుకాణానికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. అదే విధంగా బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. వైసీపీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడాల రాములు, బీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, చిన్ని లీలాధర్, రవి షాపింగ్ మాల్ అధినేత తిరువీధుల రవి, శ్రీరామ్ వేణుగోపాల్, వలివేటి రాము, గుంటూరు మాధవరావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, గుర్రం రాఘవ, బాంబే సురేష్, పలు పదవులలోని నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, బూత్ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా మిత్రులు, జగనన్న అభిమానులు, కరణం అభిమానులు పాల్గొన్నారు.



క్లాత్ మార్కెట్లో ప్రచారం చేస్తున్న కరణం వెంకటేష్

వెంకటేష్‌కు యానాదుల మద్దతు

వేటపాలెం మండలంలోని రామన్నపేట పంచాయతీ పరిధిలోని పలు యానాది సంఘాల పెద్దలు వేటగిరి సంజీవరావు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో చీరాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌ను కలిసి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈగ రమేష్, పొట్లూరి మహలక్ష్మయ్య, కందేటి మరతియ్య, కత్తి పోలయ్య, చేవూరి దుర్గమ్మ, కోనేటి నాగేశ్వరరావు, వేటగిరి వెంకటేశ్వర్లు, చేవురి శ్రీను, మేకల ఎలీషా, రాఘవేంద్ర ప్రసాద్, కత్తి రాయుడు, షేక్ ఫాతిమా, పకుల చిన్న కేశవులు, చింతలపూడి చంద్రమ్మ, కత్తి ఆదాము పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి: విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మద్దులూరు గ్రామాభివృద్ధికి విశేష కృషి చేస్తానని టీడీపీ జనసేన బీజేపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మద్దులూరులో సోమవారం జరిగిన టీడీపీ గ్రామ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో వుండి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గతంలో టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆదకా స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఫణీంద్ర, నాయకులు నువ్వుల మీరయ్య, మాజీ ఎంపీటీసీ మాలకొండయ్య, రావులపల్లి సురేష్‌బాబు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఎన్ విజయ్ కుమార్

సంక్షేమం అందాలంటే జగన్ సిఎం కావాలి

ప్రజాశక్తి-దర్శి

ఇంటింటికీ వచ్చే పెన్షన్లు, రేషన్ బియ్యంతో పాటు సంక్షేమ పథకాలన్నీ అందాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని వైసిపి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లంకోజులపల్లిలో మన ఊరికి మన శివన్న కార్యక్రమం జరిగింది. ఆ గ్రామ సర్పంచి కొరివి చినకోటయ్య, వైస్‌ఎంపీపీ కొలువు ముసలయ్య ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్‌పి ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటుకు భాస్కర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి శివప్రసాద్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచి చిన్నకోటయ్య కుమారుడు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కొరివి ముసలయ్య ఘనంగా బూచేపల్లిని సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మిత అంజిరెడ్డి, గ్రామ నాయకులు నరసింహారావు, మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

టీడీపీలోకి పలు కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో సోమవారం యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయంలో త్రిపురాంతకం మండలం పాత అన్నసముద్రం గ్రామ ఎస్సీ పాలేనికి చెందిన కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు పార్టీ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి త్రిపురాంతకం మండల కన్వీనర్ వలరాజుతో పాటు పార్టీలో చేరిన పల్లె పెద్ద నాగేశ్వర రావు, పల్లె లాజర్, పల్లె శేషయ్య, పల్లె చిన్న శేషయ్య, పల్లె తిమోతి, పల్లె అబ్రహం, పల్లె జేజయ్య, పచ్చిగళ్ల ఏసురత్నం, పచ్చిగళ్ల సుందరయ్య, పచ్చిగళ్ల సుధాకర్, పల్లె సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



సునీతకు అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

రచయిత సునీతకు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-బల్లికురవ

రచయిత, కవయిత్రి గంగవరపు సునీతకు ఉగాది పురస్కారం లభించింది. పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ పెద్దీటి యోహాను ఆధ్వర్యంలో తెనాలి సీనియర్ సిటిజెన్ హాల్‌లో ఆదివారం సాయంత్రం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉగాది కవి సమ్మేళనం, మహాకవి జాషువా పురస్కారాలు, నంది, ఉగాది పురస్కారాలు, గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు. తదనంతరం జరిగిన సాహితీ సమావేశంలో చిలకలూరిపేటకు చెందిన తెలుగు ఉపాధ్యాయురాలు, రచయిత, కవయిత్రి గంగవరపు సునీతను ఉగాది పురస్కారంతో పాటు 'సాహిత్య భూషణ్' బిరుదుతో ఘనంగా సత్కరించారు. బల్లికురవ ఉన్నత పాఠశాలలో తెలుగు బోధిస్తున్న సునీత పలు వ్యాసాలు, కథలు, కవితల ద్వారా సాహిత్య రంగంలో గుర్తింపు పొందారు. చిన్న చిన్న పదాలతో పండిత పామరులకు అర్థమయ్యే శైలి, శిల్పంతో సాగే సునీత రచనలు అందరినీ ఆకట్టుకుంటాయి.

ఇంటర్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం రాచర్ల ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి సుధాకర్ తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చేరటానికి ఆసక్తి గల పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసి, ఎంఇసి, సిఇసి గ్రూపులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కులు, పదో తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఇందుకోసం 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు మే 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాల కోసం 70329 96513 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో 100 సీట్లు ఉండగా 103 అప్లికేషన్లు వచ్చాయని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిస్తామని ఆయన తెలిపారు.

10న ఎస్‌ఎఫ్‌ఐ మోడల్ ఎంసెట్

ప్రజాశక్తి-రేపల్లె

రాష్ట్రవ్యాప్తంగా ఎంసెట్‌కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన మోడల్ పరీక్షను రేపల్లెలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌తో మోడల్ క్వశ్చన్ పేపర్ తయారు చేయిస్తూ గత 25 సంవత్సరాల నుంచి ఎస్ఎఫ్ఐ మోడల్ ఎంసెట్ పరీక్షలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని రేపల్లె పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. రేపల్లె నియోజకవర్గం పరిధిలో రేపల్లె, చెరుకుపల్లి మండలాల్లో ఈ మోడల్ ఎంసెట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షను రాయాలంటే ముందుగా మీ పేర్లను నమోదు చేసుకోవాలని, లేదా 10వ తేదీన నేరుగా పరీక్షా కేంద్రాలైన శ్రీ చైతన్య, నారాయణ, శ్రీరామ అకాడమీ కళాశాలల వద్దకు వచ్చి హాల్ టికెట్ తీసుకోవచ్చని అన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.70 చెల్లించాల్సి ఉంటుందన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. వివరాలకు 6300383130, 9490987646 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో ఎస్ఎఫ్ఐ రేపల్లె నాయకులు నవీన్ పాల్గొన్నారు.


శంకరంబాడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నిర్వాహకులు

శంకరం బాడికి ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

'మా తెలుగు తల్లి కి మల్లెపూదండ' గేయ రచయిత, తెలుగు తల్లి గీతరచయితగా శంకరంబాడి సుందరాచారి గుర్తింపు పొందారని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. సోమవారం శంకరా బాడీ సుందర చారి 47వ వర్ధంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో సాహితీ నిలయంలో శంకరంబాడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నరసింహ వర్మ మాట్లాడుతూ స్కూల్స్ ఆఫ్ ఇన్ స్పెక్టరుగా ప్రభుత్వ విభాగంలో పనిచేస్తూ అక్కడ ఇమడలేక కవిగానే వ్యాపకం కొనసాగిస్తూ ఎనలేని గుర్తింపు పొందారని అన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాలాద్రిరావు మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచారి రచించిన 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గీతాన్ని టంగుటూరి సూర్య కుమారి అద్భుతంగా ఆలపించేవారని అన్నారు. రచయితలు ఆదం షఫీ, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, ఎన్ కృష్ణ, రెంటాల రాధాకృష్ణమూర్తి, ఎం జాకబ్ జ్యో తి, భ్రమరాంబ, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



నూతనంగా ప్రారంభమైన గుంటూరు-ఇంకొల్లు సర్వీసు

గుంటూరుకు మరో ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు నుండి గుంటూరుకు మరో పల్లె వెలుగు బస్సు సర్వీసును ఆర్టీసీ సోమవారం ప్రారంభించింది. గుంటూరుకు బస్సులు లేని విషయమై ఆర్టీసీ అధికారులు గుర్తించి గుంటూరు రీజినల్ మేనేజర్ రవికాంత్ ఇంకొల్లు నుండి ప్రతి రోజు సాయంత్రం ఐదు గంటలకు పల్లె వెలుగు బస్సును ఏర్పాటు చేశారు. దూర ప్రాంత ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. బళ్ళారి, హైదరాబాదు వంటి దూర ప్రాంత ప్రయాణికులకు ఈ బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గత 3రోజులుగా సిఎం సభలకు బస్సులు వెళ్ళటంతో ఇంకొల్లుకు బస్సు సర్వీసులు లేక పోవటంతో సోమవారం చీరాల నుండి నాలుగు, అద్దంకి నుండి ఐదు, చిలకలూరిపేట నుండి ఒకటి, గుంటూరు రెండు, ఒంగో లు 11 బస్సులు ఇంకొల్లు, పర్చూరుకు నడిచాయని కంట్రోలర్ షేక్ బాబు తెలిపారు. ప్రయాణికుల సంఘం అధ్యక్షులు అన్నంబొట్ల మోహన్ కృష్ణ శాస్త్రి కృషిని అభినందించారు.


ప్రచారం చేస్తున్న ఆనందబాబు తనయుడు అఖిలేష్

అఖిలేష్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తనయుడు నక్క అఖిలేష్ ప్రచారం చేపట్టారు. అమర్తలూరు మండలం కోరుతాడిపర్రు గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన ఆరు సూపర్ పథకాల కరపత్రాలను సోమవారం అందజేశారు. ఎంఎల్ఎగా తన తండ్రి ఆనందబాబును, బాపట్ల ఎంపిగా కృష్ణ ప్రసాదును గెలిపించాలని కోరారు. ఆయన వెంట అమర్తునూరు మండలం కోరుతాడిపర్రు టిడిపి, జనసేన నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయుల్లో గందరగోళం

ప్రజాశక్తి - బాపట్ల

రానున్న ఎన్నికల విధులకు జిల్లాలో ఉపాధ్యాయులకు కేటాయించిన బాధ్యతలు ఒక పద్ధతి ప్రకారం లేదని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం అవుతోంది. ఉపాధ్యాయులకు కేటాయి ఎన్నికల విధులు వారి హెూదాకు తగిన రీతిలో పద్ధతి ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా ఎన్నికల విధులు కేటాయించారని ఆరోపించారు. ఎన్నికల విధులు నిర్వర్తించాల్సిన ఉపాధ్యాయుల్లో గందరగోళం నెలకొని ఉంది. సాధారణంగా ఎన్నికల విధులు కేటాయించేటప్పుడు ఉద్యోగుల కేడర్, సీనియారిటీ ప్రాతిపదికన కేటాయిస్తారు. జిల్లాలో ఇవేమీ పట్టించుకోకుండా, ఒక ప్రాతిపదిక లేకుండా గుడ్డెద్దు చేలో పడిన చందంగా విధులు కేటాయించారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా పిఓ విధులు హై స్కూల్ స్థాయి, ప్రాథమిక ఉన్నత పాఠశాల స్థాయి ఉపాధ్యాయులతో పాటు స్కూలు అసిస్టెంట్లకు కేటాయిస్తారు. అప్పటికి ఎన్నికల సిబ్బంది చాలకపోతే ప్రాథమిక పాఠశాల హెచ్ఎం (ఎల్ఎఫ్ఎల్) లకు కేటాయిస్తారు. అప్పటికి చాలని పక్షంలో ఎస్‌జిటిలకు సీనియారిటీ ప్రాతిపదికన కేటాయిస్తారు. అయితే ఈ సారి ఎన్నికల విధులకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వుల్లో జిల్లాలోని అత్యధిక మండలాలతోపాటు ప్రధానంగా అద్దంకి నియోజక వర్గంలోని జూనియర్లకు పిఓ/ఏపీఓలుగా ఉత్తర్వులు ఇచ్చి, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులతో పాటు స్కూల్ అసిస్టెంట్లకు ఓపీఓలుగా పని చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. దీంతో ఉత్తర్వులు అందుకున్న జూనియర్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు ఈ విషయమై తీవ్ర ఆందోళన చెందు తున్నారు. అధికంగా మహిళా ఉపాధ్యాయినులకు పిఓ/ ఏపిఓలుగా ఎన్నికల విభాగం ఉత్తర్వులు పేర్కొన్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. వీరిలో దాదాపుగా అధిక శాతం ఎన్నికల విధులు నిర్వహించిన అనుభవం లేకపోవటం ఒక ఎత్తైతే పోలింగ్ బూతుల్లో వారికన్నా సీనియర్లు ఓపిఓలుగా వచ్చిన వాళ్ళు వీరి మాట వింటారో లేదో అనే ఆందోళన చెందుతున్నారు. అనుభవం లేని వారికి ప్రధానమైన పిఓ/ఎపిఓ విధులు కేటాయిస్తే వారు ఆందోళనకు గురై ఎన్నికల విధుల్లో పొరపాట్లు జరిగితే తమ పరిస్థితి ఏంటని ఉపాధ్యాయ వర్గాలలో తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఈ విధమైన తప్పిదాలకు పిఓ/ఏపిఓ లతో పాటు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు సైతం బాధ్యత వహించాల్సి ఉంటుందని ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్రస్థాయి చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి హెూదాకు తగ్గట్టు ఎన్నికల విధులు కేటాయించాలని కోరుతున్నారు.

మార్కాపురం జిల్లా ఎందుకు ఇవ్వలేదు?

మాజీ ఎంఎల్ఎ కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి - మార్కాపురం

మార్కాపురం ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తే మీ సొమ్ము ఏమి పోతుందని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని టిడిపి అభ్యర్థి, మాజీ ఎంఎల్ఎ కందుల నారాయణరెడ్డి ప్రశ్నించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసిపి సిద్ధం సభలో దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఆపద్ధర్మ సిఎం జగన్ రెడ్డి మాట్లాడారని అన్నారు. ఐదేళ్ల పాలనలో నకిలీ నాణ్యతలేని మద్యంతో వేలమంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఆదాయం మాత్రం వైసిపి నేతల జేబుల్లోకి వెళ్లిందని అన్నారు. చంద్రబాబుపై జగన్ రెడ్డి అవాకులు, చావాకులు పేలారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదు నగరాన్ని ఐటీ, బీటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన చంద్రబాబుపై ఆరోపణలు చేయడం దిగజారుడు తనమని అన్నారు. సమావేశంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో కందుల నారాయణరెడ్డి

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

అత్యవసరసేవల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించు కోవాలని ఎన్నికల అధికారి, బాపట్ల ఆర్‌డిఓ జి రవీంధర్ కోరారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించారని తెలిపారు. వారిద్వారా దరకాస్తు చేసుకోవాలని కోరారు. ఫారం -12 డి పంపిణీ చేస్తారని తెలిపారు. సమావేశంలో పర్చూరు, కారంచేడు, చిన్నగంజాం, ఇంకొల్లు ఎఆర్‌ఓలు సిహెచ్, సుబ్బయ్య, మెహెర్ బాబు, ఫణింద్ర బాబు, ప్రమీల పాల్గొన్నారు.


సమావేశంలో ఎన్నికల అధికారి, ఆర్‌డిఓ రవీంధర్

సంక్షేమ పథకాలే వైసిపి లక్ష్యం

ప్రజాశక్తి - రేపల్లె

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైసిపి అభ్యర్థులకు శ్రీరామరక్షని ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, డాక్టర్ గణేష్ తనయులు మోపిదేవి రాజీవ్, డాక్టర్ సృజన్ చెప్పారు. గెలుపే లక్ష్యంగా సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రజలతో మాట్లాడారు. పట్టణంలోని 22వ వార్డులో సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. దుకాణాలు, హెూటల్స్, చిన్న చిన్న స్టాల్స్, చిరు వ్యాపారులను సైతం ఆత్మీయంగా పలకరిస్తూ వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ప్రజల యోగ, క్షేమాలు తెలుసుకుంటూ ప్రచారంలో తమదైన శైలిలో ప్రచారం చేశారు. అర్హతే ప్రామాణికంగా కుల, మతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. మంచి జరిగిందనిపిస్తేనే ఓటేయమని అడుగుతున్న ఏకైక సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఎ అభ్యర్థి డాక్టర్ గణేష్, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీ మోపిదేవి సారథ్యంలో వైసిపి అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమట బాలాజీ, 22వ వార్డు కౌన్సిలర్ బేతపూడి కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ షేక్ బాజీ బాబా పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గణేష్ కుమారులు


రాజీనామా పత్రాలు చూపుతున్న వాలంటీర్లు

కోనేటిపురం వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని కోనేటిపురం గ్రామానికి చెందిన వాలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ మల్లికార్జునరావుకు అందజేశారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి అనేక సంక్షేమ పథకాలను అరుకులైన లబ్దిదారులకు ఇంటి వద్దకు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు వాలంటీర్లను ఎద్దేవా చేయటమే కాక ఎన్నికల సమయానికి వాలంటీర్లపై కక్ష సాధింపు చర్యలో భాగంగా తొలగించేందుకు ఎన్నికల కమిషన్ ద్వారా ఆదేశాలు ఇప్పించారని ఆరోపించారు. అందుకే తాము రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.


తెల్లజొన్న పంట కోత ప్రయోగం చేస్తున్న అధికారులు

'కోత ప్రయోగం'

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో ఈ ఏడాది రబీలో సాగుచేసిన తెల్ల జొన్న పంటను వ్యవసాయ శాఖ అధికారులు కోత ప్రయోగం సోమవారం చేపట్టారు. సరాసరి 25క్వింటాళ్ల దిగుబడి లభించినట్లు ఎఎస్ఓ కొండలరావు తెలిపారు. గ్రామానికి చెందిన కర్రకు మారికి చెందిన పొలంలో ఈ కోత ప్రయోగం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఏడాది సకాలంలో సాగునీరు లేక పోయినప్పటికీ 25క్వింటాళ్ల దిగుబడి రావటం అభినందనీయమని అన్నారు. మరొకసారి సాగునీరు అందించి ఉంటే దిగుబడి 30క్వింటాళ్లకు చేరేదని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ రజిని, నాగ రమేష్ పాల్గొన్నారు.


కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్, తానా సంస్థ (అమెరికా) సంయుక్తంగా తానా సంస్థ ప్రతినిధి కొల్లా అశోక్ బాబు చేతుల మీదుగా 40మంది పేద మహిళలకు వంద రోజులు శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం సమన్వయకర్త, క్లబ్ ఒకేషనల్ చైర్మన్ రావి సత్యనారాయణ మాట్లాడుతూ రోటరీ సేవలు గుర్తించి ఆర్థిక సహాయ, సహకారం అందించిన తానా సంస్థకు ధన్యవాదంలు తెలిపారు. కార్యక్రమంలో కుట్టు శిక్షణ ఇచ్చిన దగ్గుబాటి రాజ్యలక్ష్మి, క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు, కార్య దర్శి పంబి సదానందరెడ్డి, పాబొలు ఉదయభాస్కర్, కోట శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, రమేష్ చంద్ర, వైస్ ఎంపీపీ కోట ప్రసన్న పాల్గొన్నారు.

రంజాన్ ప్రార్ధనల్లో బాలాజీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలం నూతలపాడు గ్రామం ట్యాంక్ బజార్లో పవిత్ర రంజాన్ మాసం సంధర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీం సోదర, సోదరీమణులకు షాహిద్ మసీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో భాగంగా ముస్లీం మత పెద్దల ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందులో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి యడం బాలాజీ పాల్గొన్నారు.



సమావేశంలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా

ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రంజిత్ బాషా చెప్పారు. ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామగ్రి సేకరణ, కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ, నామినేషన్ పత్రాల ముద్రణ, రాజకీయ పార్టీలకు అందించే ఓటర్ల జాబితా ముద్రణ శరవేగంగా చేపట్టాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఈవీఎం యంత్రాలు, ఎన్నికల సిబ్బంది తరలింపు కొరకు వాహనాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూములు మూడు రోజుల్లో సిద్ధం చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ నివేదికలు ఎప్పటికప్పుడు కమిషన్‌కు పంపాలన్నారు. దివ్యాంగులు, వృద్ధుల కొరకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలన్నారు. సి-విజిల్ యాప్ లో వచ్చిన ఫిర్యాదులను 100నిమిషాల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఓటు హక్కు వినియోగంపై స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్, గ్రీవిన్స్ సెల్, వివిధ విభాగాల ప్రత్యేక సెల్ పనితీరు, ఎక్స్‌పెండేచర్ కమిటీ పనితీరుపై ఆరా తీశారు. ఎన్నికలకు సంబంధించిన విధి నిర్వహణలో ఉండే ఉద్యోగుల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్వోలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మణ్

బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - శింగరాయకొండ

స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులకీ దేశవ్యాప్తంగా గత నెలలో నిర్వహించిన ఐఎన్‌టిఎస్‌ఓ వెలువడిన ఫలితాలలో మొదటి 5స్థానాలు వచ్చాయి. ఈ పోటీలో విజేతలైన జయ ప్రకాష్‌కు లెనోవో టాబ్, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన వర్షిత్, బి జనార్దన్ రుత్విక్‌లకు స్మార్ట్ వాచ్‌లు ప్రిన్సిపల్ లక్ష్మణ్ చేతులమీదుగా సోమవారం అందచేశారు. ఆవేకాక స్పెషల్ ప్రైజులు 4, కన్సలేషన్ ప్రైజ్‌లు 38, గోల్డ్ మెడల్ 117, మెరిట్ సర్టిఫికెట్లు 347 సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అకాడమీక్ డీన్ శ్రీనివాసరావు, ప్రైమరీ ఇంచార్జ్ అమర వేణి, ఒలంపియాడ్ ఇన్చార్జ్ సుమతి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కొండపి

కొండపిలోని టంగుటూరు రోడ్డులో తహశీల్దారు కార్యాలయం ముందు వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రం, మజ్జిగ సోమవారం ఏర్పాటు చేశారు. మండు టెండలలో చలివేంద్రం ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చడం గొప్ప విషయమని వెలుగు సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా వెలుగు ఎపియం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు ఉన్నారు.

అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను డిమాండ్ చేశారు. తన కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుక నిర్వహణకు ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 5న జగజ్జీవన్ రామ్ జయంతికి రూ.లక్ష, ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలకు రూ.లక్ష మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం ఏప్రిల్ 1న జారీ చేసిన ఆదేశాల్లో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి అధికారికంగా నిర్వహించేందుకు నిధులు మంజూరు చేస్తూ మార్గదర్శకాలను కూడా జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వులు కలెక్టరేట్‌కు ఈనెల 2న డిడి సోషల్ వెల్ఫేర్ కార్యాలయానికి 3న వచ్చాయన్నారు. ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు జగజ్జీవన్ రామ్ జయంతిని కేవలం దండలతో సరిపెట్టి మొక్కుబడిగా నిర్వహించారని ఆరోపించారు. అంబేద్కర్ జయంతిని కూడా మొక్కుబడిగా నిర్వహిస్తామంటే సహించేది లేదన్నారు. అంబేద్కర్ భవన్‌లో సభ జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ అంబేద్కర్ జయంతి జరుపుకునేందుకు ఎన్నికల కమిషన్ కొన్ని షరతులను విధించిందన్నారు. కార్యక్రమాన్ని రాజకీయ ప్రచారానికి ఉపయోగించరాదని, సభలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రస్తావించరాదని, ఏ రాజకీయ పార్టీ కార్యకర్త, నాయకుడు సభలో మాట్లాడకూడదని ఎన్నికల కమిషన్ సూచనలు చేసిందన్నారు. ప్రభుత్వం బడ్జెట్ ఇచ్చినప్పుడు ఎప్పటిలానే ఏప్రిల్ 14న స్థానిక అంబేద్కర్ భవన్‌లో జయంతి వేడుకను ఘనంగా నిర్వహించాలని కోరారు. జిల్లాలోని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను వైభవంగా జరపాలని కోరారు.

అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని బిసిలందరూ సమైక్యంగా ఏడు అసెంబ్లీలు, ఒంగోలు పార్లమెంటు స్థానాన్ని గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ కోరారు. ఒంగోలులోని ప్రకాశం జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన బిసి సాధికార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని పార్లమెంట్ అధ్యక్షుల సమావేశం సోమవారం నిర్వహించారు. బిసిలకు చట్టసభలలో తగిన గుర్తింపు ఇచ్చి వారి రాజకీయ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దిందన్నారు. రాజకీయంగా చిన్న చిన్న కులాల్లోని నాయకత్వాన్ని బయటకు తెచ్చి వారి సమస్యలను వారే పరిష్కరించుకునే విధంగా బిసి కులాల సాధికార కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. వైసిపి బిసిలకు అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసినప్పటికీ కనీసం వాటికి నిధులు, విధులు లేకుండా చేసి బిసి సాధికారతను అపహాస్యం చేసిందన్నారు. తమ ప్రభుత్వంలో బిసిలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని బిసిల ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బిసి సాధికార కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సాధికార కమిటీ సభ్యులు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కమిటీ సభ్యులు పిల్లుట్ల సుధాకర్‌రావు, రాష్ట్ర ముదిరాజ్ కమిటీ సభ్యులు ఈర్ల విజయ్ కుమార్ రాజు, రాష్ట్ర చాట్టాడ శ్రీ వైష్ణవ కమిటీ సభ్యులు టి లక్ష్మీనారాయణ, ఒంగోలు పార్లమెంట్ బిసి వడ్డెర సాధికార కమిటీ అధ్యక్షులు బి వెంకటరత్నం, యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు పులివర్తి సాయిబాబా, రజక కమిటీ సభ్యులు పురిమెట్ల ఎల్లయ్య, వడ్డెర సాధికార కమిటీ సభ్యులు వల్లెపు కోటేశ్వరరావు, ఉప్పు బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూకసాని బాలాజి

నీటి ఎద్దడి నివారణకు సర్పంచ్ కృషి

ప్రజాశక్తి - పొదిలి

మండలంలోని కుంచేపల్లి గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోటున్న నేపథ్యంలో పంచాయతీ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ ఆధ్వర్యంలో ఆమె కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి ట్యాంకర్లు ఏర్పాటు చేశారు. పంచాయతీ పరిధిలోని కాలనీల్లో లాంఛనంగా సర్పంచ్ కాంతమ్మ నీటి సరఫరాను సోమవారం ప్రారంభించారు. తాను ఉన్నంతకాలం గ్రామానికి ఏ సమస్య రానివ్వనని, తమ సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తూ గొంతు తడుపుతున్నారు. పంచాయతీలో ఎక్కడ నీటి ఎద్దడి వచ్చినా దగ్గరుండి పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ భర్త, టిడిపి నాయకులు వరికుంట్ల డేవిడ్, వారి కుమారుడు స్నేహ పండు, చికెన్ సెంటర్ల అధినేత వరికుంట్ల అనిల్ కుమార్ తెలిపారు. తమ సొంత నిధులతో ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్న సర్పంచ్ కుటుంబ సభ్యులకు గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు.



కుంచేపల్లిలో నీటి సరఫరాను ప్రారంభిస్తున్న సర్పంచ్ కుటుంబ సభ్యులు

3వ రౌండ్ పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి - కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నుంచి 3వ రౌండ్ పొగాకు కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని వేలం నిర్వహణాదికారి జి సునీల్‌కుమార్ తెలిపారు. 2వ రౌండ్ పూర్తి అయ్యేనాటికి అత్యధిక ధర కిలో రూ.235, 3వ రౌండ్ ప్రారంభంలో అత్యధిక ధర కిలో రూ.237 వేసినట్లు తెలిపారు. బ్యాంకువారు రైతులకు మొదటి, రెండు లేదా మూడు రౌండ్లలో అమ్మకాలకు మాత్రమే నగదు రైతులకు అందిస్తారని తెలిపారు. ఆ నగదుతో కూలీలకు, కౌళ్లకు తదితర వాటికి కట్టుకుంటారని తెలిపారు. అక్కడ నుంచి బ్యాంకు వారు లోన్లకు జమ చేసుకుంటారని అన్నారు. కాని వేలం కేంద్రంలో ధరలు మాత్రం నిరాశగా కనపడుతున్నాయని రైతులు చెబుతున్నారు. వేలం కేంద్రానికి జువ్విగుంట, అయ్యవారిపాలెం, తంగెళ్ల, జాళ్లపాలెం, పీరాపురం గ్రామాలకు చెందిన రైతులు 959బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 786బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 173బేళ్లు వివిధ కారణాలతో ఇంటికి పంపారు. అత్యధిక ధర కిలో రూ.237, అత్యల్ప ధర కిలో రూ.220, సరాసరి ధర కిలో రూ.230.04 పలికింది.

పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - అద్దంకి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో వ్యాస రచన, వ్రకృత్వ పోటీలు నిర్వహించచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వ్యాసరచన ప్రథమ బహుమతి రూ.5116, ద్వితీయ బహుమతి రూ.3116, తృతీయ బహుమతి రూ.2116, కాంసోలేషన్ బహుమతులు, వ్రకృత్వ పోటీలో ప్రథమ బహుమతి రూ.3116, ద్వితీయ బహుమతి రూ.2116, తృతీయ బహుమతి రూ.1116, కాంసొలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికి బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జీవిత చరిత్ర (లైఫ్ హిస్టరీ అఫ్ బాబాసాహెబ్ అంబేద్కర్) అంశంపై వ్యాసరచన, జ్యోతిభా పూలే జీవిత చరిత్ర (లైఫ్ హిస్టరీ అఫ్ జ్యోతిభా పూలే) అంశంపై వక్తృత్వ పోటీలు స్థానిక ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాల్లో ఈనెల 10న మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతాయని తెలిపారు. వివరాలకు 96031 07919, 99493 03085నంబర్లలో సంప్రదించాలని పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు తెలిపారు.



పెద్దమసీదు పరిసరాలను తనిఖీ చేస్తున్న కమీషనర్

'సమస్యలు ఉంటే నా దగ్గరికే రండి'

ప్రజాశక్తి - పొదిలి

పట్టణంలో ప్రజలు తమకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా తన దగ్గరికే రావలని నగర పంచాయతీ కమీషనరర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. రాబోయే రంజాన్ పర్వదిన సందర్భంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై మసీదులు, ఈద్గాల వద్ద సోమవారం తనిఖీలు నిర్వహించారు. మసీదుల్లో మత పెద్దలను కలిసి ఏమైనా సమస్యలు ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా తానే సొంతంగా నడుచుకుంటూ పట్టణంలో తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. ఎల్లవేళలా అన్ని విధాలుగా అందుబాటులో తన కార్యాలయంలోనే ఉంటా తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో గొర్రె పిల్లలు మృతి

ప్రజాశక్తి - పొదిలి

మండలంలోని జువ్వలేరు గ్రామంలో 24 గొర్రె పిల్లలు ఆదివారం అనుమానా స్పదంగా మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై పశు వైద్య అధికారి డాక్టర్ మణి శేఖర్ సోమవారం పంచినామా నిర్వహించి నివేదిక తయారు చేశారు. అయితే బాధితులు మాత్రం తమ గొర్రె పిల్లలను చంపేశారని ఆరోపణ చేస్తున్నారు. బాధితుల తెలిపిన వివరాల ప్రకారం సన్నిబోయిన నాగరాజు, సిరిమల్లె కోటేశ్వరరావులకు మెమొరీ కార్డు విషయంలో ఇద్దరి మధ్య కొద్దిపాటి గొడవ జరిగిందని, దీనిపై కక్ష పెంచుకున్న సిరిమల్లె కోటేశ్వరరావు పొలాల్లో ఉన్న సన్నెబోయిన నాగరాజుకు చెందిన మందపై దాడి చేసి గొర్రెలను కత్తితో పొడిచి చంపేశారన్నారు. ఈ దాడిలో సన్నెబోయిన రోశయ్యకు చెందిన 8, సన్నెబోయిన రామాంజనేయులుకు చెందిన 3, సన్నెబోయిన శ్రీనుకు చెందిన 4, సన్నెబోయిన తిరపతయ్యకు చెందిన 7, దోర్నాల శ్రీనివాసరెడ్డికి చెందిన 2పిల్లలు మతి చెందాయి. దీనిపై బాధితులు స్థానిక పోలస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జువ్వలేరులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన గొర్రె పిల్లలు

200 ముస్లిం కుటుంబాలకు

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు

సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్‌బాషా, షహనాజ్ దంపతుల ఆధ్వర్యంలో స్థానిక కర్నూల్ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయంలో 200 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండగ సందర్భంగా రూ.2 లక్షల విలువైన బియ్యం, నెయ్యి, కందిపప్పుతో కూడిన 12 రకాల నిత్యావసర వస్తువులతో రంజాన్ తోఫాను పేద ముస్లిములకు శనివారం పంపిణీ చేశారు. సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ముస్లిములు అత్యంత పవిత్రమైన (రంజాన్) నెలగా భావిస్తారని, క్రమశిక్షణ, దాతత్వం, మానవత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ పండగ విశిష్టత అని తెలిపారు. ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రంజాన్ తోఫా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ పండుగ ఏ మతానికి సంబంధించింది అయినా మానవాళి హితమే దాని సందేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేవ శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, సయ్యద్ ఇమ్రాన్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



తోఫా అందజేస్తున్న మురళీకృష్ణ, మారెళ్ల సుబ్బారావు

వేగేశన నరేంద్రవర్మ ప్రచారం

ప్రజాశక్తి-కర్లపాలెం

టిడిపి కూటమి బాపట్ల అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ శనివారం మండలంలోని నాగ రాజుపాలెం, బోలాయపాలెం, తిమ్మారెడ్డి పాలెం, శ్రీరామ్‌నగర్, బిడారి దిబ్బ, దిండువారి పాలెంలో ప్రచారం నిర్వహించారు. నాగరాజు పాలెం నుండి ప్రారంభమైన ప్రచారంలో ముందుగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మసీదుతో పాటు దర్గాలోనూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధికీ నోచుకోలేదన్నారు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుతో చంద్రన్న సారథ్యంలో పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా ప్రగతి పథాన నడిపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న నరేంద్రవర్మ

పార్టీ గెలుపునకు కృషి చేయాలి

- టిడిపితోనే మాదిగల అభివృద్ధి - ఒంగోలు అభ్యర్థి దామచర్ల వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మాదిగలు టిడిపిలోనే కొనసాగుతున్నారని, మాదిగల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో దామచర్ల మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్‌సి వర్గీకరణకు పూర్తిస్థాయిగా సహకరిస్తామన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఎస్‌సి వర్గీకరణ చేసిందన్నారు. సుప్రీంకోర్టు చట్టం పార్లమెంటులో ఆమోదం పొందాలని చెప్పిన కారణంగా ఎస్‌సి వర్గీకరణ నిలిచిపోయిందన్నారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు తొరటి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీలను జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న దామచర్ల జనార్ధన్

ఈవిఎంల అనుసంధానంపై సమగ్ర అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఈవిఎంల అనుసంధానం, అవసరమైన చోట సీల్ వేసే ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించడంపై సమగ్ర అవగాహన అవసరమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ దిశగా ఆర్ఒలు, ఏఆర్ఒలకు ఈవిఎం నోడల్ ఆఫీసర్లకు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన వర్క్ షాపులో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి. ప్యాట్లను ఏవిధంగా అనుసంధానం చేయాలో ఎన్నికల సంఘం ద్వారా వచ్చిన వీడియో ప్రదర్శన ద్వారా డెమో నిర్వహించారు. ఈ అనుసంధానంలో పాటించాల్సిన నిబంధనలను ఆయన వివరించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ, డిఆర్ఒ ఆర్. శ్రీలత, మార్కాపురం సబ్-కలెక్టర్ రాహుల్ మీనా, ఇతర అన్ని నియోజకవర్గాల ఆర్ఒలు, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'జిల్లా అభివృద్ధి' ప్రస్తావనేదీ?

- 'ప్రకాశం'లో ముగిసిన సిఎం జగన్ బస్సుయాత్ర
- దర్శి నియోజకవర్గంలో పింఛన్‌దారులతో ముఖాముఖి
- వాలంటీర్ల వ్యవస్థను పున:ప్రారంభించేందుకే మొదటి సంతకమని వెల్లడి..
- పెండింగు ప్రాజెక్టులు.. గత హామీల ఊసెత్తని ముఖ్యమంత్రి..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, దర్శి, కురిచేడు

సిఎం జగన్ చేపట్టిన ఎన్నికల ప్రచార బస్సుయాత్ర జిల్లాలో విజయవంతంగానే ముగిసింది. శనివారం జిల్లాలోని కొండపి నియోజకర్గంలోకి ప్రవేశించిన ఆయన సోమవారం నాడు దర్శి నియోజకవర్గం నుంచి పల్నాడు జిల్లాకు చేరారు. మూడు రోజుల పాటు ఆయన బస్సుయాత్ర నాలుగు నియోజకవర్గాల్లో సాగింది. రెండు రాత్రులు జిల్లాలోనే బస చేశారు. సిఎం జగన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎక్కడానూ జిల్లా అభివృద్ధిని ప్రస్తావనకు తేలేదు. కొత్త హామీలు ఏమీ ఇవ్వలేదు. గత హామీలను గుర్తు చేయలేదు. జిల్లాల విభజనపైనా, సచివాలయ వ్యవస్థ వల్ల ప్రజలకు చేరువైన పాలనా ఫలాలను వివరించారు. రాష్ట్రస్థాయిలో చేపట్టిన సంక్షేమ ఎజెండానే చెబుతూ.. చంద్రబాబుపైనా.. కూటమిపైనా విమర్శలు చేశారు. కూటమి మోసాలను నమ్మొద్దంటూ కరపత్రం చూపుతూ దొనకొండ అడ్డరోడ్డు బహిరంగ సభలో ప్రసంగం చేశారు. జిల్లాలో పోటీ చేస్తున్న అభ్యర్థులను పరిచయం చేశారు.



ముఖాముఖిలో మాట్లాడుతున్న సిఎం జగన్

కొండపి, కనిగిరి, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల్లో ఆయన బస్సుయాత్ర సాగింది. అయితే దర్శి నియోజకవర్గానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఆదివారం రాత్రి నియోజకవర్గంలోకి ప్రవేశించిన ఆయన దర్శి సమీపంలో బస చేశారు. సోమవారం నాడు పింఛనుదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నియోజకవర్గంలో బస్సుయాత్ర విజయవంతానికి గట్టిగా కృషి చేశారు. వెంకటాచలంపల్లి వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో పింఛనుదారులతో సిఎం జగన్ ముఖాముఖి నిర్వహించారు. వృద్ధులతో మాట్లాడించారు. మళ్లీ నువ్వే సిఎం కావాలంటూ నినాదాలు చేశారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లు వచ్చాక పింఛను ఇంటికే తెచ్చి ఇస్తున్నారని, ఇప్పుడు పింఛను కోసం నానా అవస్థలు పడుతున్నామని వృద్ధులు చెప్పారు. ఎంపిక చేసిన కొందరు వృద్ధులతో మాట్లాడించారు. ఇక్కడ సిఎం జగన్ వ్యూహం ఏమిటనేదీ స్పష్టమైంది. వాలంటీర్ల వ్యవస్థను, సచివాలయ వ్యవస్థ వల్ల జరిగిన మేలును పింఛనుదారులతోనే చెప్పించాలన్న వ్యూహం ఫలించింది. ప్రతిపక్షాలపైనా ఆయన మాటల దాడి ఈ తరహాలోనే కొనసాగింది. చంద్రబాబు వల్ల ఇప్పుడు పింఛన్లు సచివాలయాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుందనే భావన.. ప్రచారం వృద్ధుల్లో పెంచేందుకు వైసిపి చేపట్టిన వ్యూహం కూడా ఇక్కడ స్పష్టమైంది. ఇది ఎన్నికల్లో పార్టీల ఎత్తుగడగానే భావించక తప్పదు.

అనంతరం సిఎం జగన్ పింఛనుదారులతో మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించేందుకే మళ్లీ సిఎం అయ్యాక తొలిసంతకం పెడతామని వెల్లడించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఇవాళ 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రూ.3 వేలకు పెంచుతూ వచ్చామన్నారు. నెలకు రూ.2 వేల కోట్లు పెన్షన్లకే ఇస్తున్నామన్నారు. 58 నెలల్లో పెన్షన్ల కోసం రూ.90 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. చంద్రబాబు మోసం చేసేందుకు ఎంతైనా ఇస్తామని చెబుతాడన్నారు. తనకు మోసం చేయడం రాదన్నారు. చంద్రబాబు 2014లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఇప్పుడు ఆయన్ను నమ్మొద్దన్నారు. ఆయనకు ఓటేస్తే పులి నోట్లో తలపెట్టినట్లేనన్నారు.

కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు పాల్గొన్నారు. పింఛనుదారులతో ముఖాముఖి అనంతరం సిఎం జగన్ బస్సుయాత్ర కురిచేడులో కొనసాగింది. బస్సు యాత్ర వద్దకు ప్రజలు విచ్చేసి.. తమ సమస్యలు తెలియజేశారు. అనంతరం కురిచేడు మీదుగా జగన్ వినుకొండకు వెళ్లారు. గ్రామాల్లో సిఎం జగన్‌కు పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతాలు పలికారు. పలుచోట్ల గజమాలలు వేశారు.

సాగర్ జలాలు తాగునీటి కోసమే..

బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నాగార్జునసాగర్ నుంచి విడుదలైన జలాలు నేడు బాపట్ల జిల్లాలోకి ప్రవేశించనున్నాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సాగర్ నుంచి నీరు విడుదలైన నేపథ్యంలో జల వనరులు, ప్రాజెక్టులు అనుబంధ శాఖల అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం మాత్రమే విడుదల చేసిన జలాలను వృథా చేయరాదని తెలిపారు. పశ్చిమ కష్ణ డెల్టా కింద కాల్వలకు ఒక వెయ్యి క్యూసెక్కుల నీరు విడుదల కాగా, 75 ట్యాంకులు, మూడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపాలన్నారు. నాగార్జున సాగర్ కాల్వల కింద 125 చెరువులను నింపడానికి 800 క్యూసెక్కుల నీరు విడుదలైందన్నారు. నీటి చౌర్యం అరికట్టడానికి మండల స్థాయిలో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. మండల తహశీల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌లు, జలవనరుల శాఖ, ఆర్ డబ్ల్యు ఎస్ ఈఈ లు, డిఈ లు, ప్రజా ఆరోగ్యశాఖ, మునిసిపల్ ఏఈలను ఈ టీమ్‌లో సభ్యులుగా నియమించామన్నారు. రానున్న పది రోజులు క్లిష్టమైన పరిస్థితులుగా భావించచాలని, తాగు నీటిని దారిమళ్లించకుండా అధికారులు పెట్రోలింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో ఉపాధి హామీ పనులు విస్తతంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వేసవిలో ఉపాధి పనులే నిరుపేదలకు జీవనాధారమన్నారు. ఉపాధి పనులు కల్పించడంలో అధికారులకు నిర్లిప్తత ఉండరాదన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు, జల వనరుల శాఖ ఎస్ఈ అబుతాలిమ్, ఈఈ మల్లికార్జున్ రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ విద్యాసాగర్, డిపిఓ రవికుమార్, ఆర్డీవోలు, ఇంజనీర్లు, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



ఐజికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ

ఐజిని కలిసిన ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇటీవల గుంటూరు రేంజ్ ఐ.జి గా బాధ్యతలు స్వీకరించిన సర్వశ్రేష్ఠ త్రిపాఠిని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం గుంటూరు రేంజ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ప్రస్తుత బాపట్ల జిల్లా పరిస్థితుల గురించి, రానున్న సార్వత్రిక ఎన్నికల దష్ట్యా తీసుకుంటున్న భద్రతాపరమైన చర్యలు గురించి చర్చించారు.